# * వార్తలు. *

బీహార్ ముస్లింలీగ్ జిల్లాబోర్డు ఎన్నికలకు పోటీ చేయడం గెలుస్తామనే ఆశలేదుగాబోలు.

• • •

హైదరాబాద్ స్టేట్‌కాంగ్రెస్ అధ్యక్షులుగా రామానంద తీర్థగారు ఎన్నుకోబడ్డారు.

• • •

యింటర్మీడియట్ లెక్కల పేపరు కఠినాతికఠినంగా వున్నందున చక్కని విద్యార్థులు పరీక్షహాలు నుండి బయటకు వచ్చేశారట.

• • •

మూడు సంవత్సరములలోపల యింగ్లీషుభాష తొలంగిపోతుందికాబట్టి హిందీ, మరాటీలను నేర్చుకోమని సి.పి. ప్రభుత్వం వుద్యోగులకు ఆజ్ఞాపించింది.

• • •

జపానులోని నాగసాకిపై ప్రయోగింపబడిన అటంబాంబునుండి ప్రసరించిన రేడియో కిరణాలకారణంగా ఆనగరంలో చెట్లు రెండుతలలువేస్తున్నవట. వుల్లిపాయలలో రెండుపొట్లలు ఏర్పడుతున్నవి, గుమ్మడికాయలు అతుకపోతున్నవట.

• • •

రాష్ట్రంలోని మునిసిపల్‌ఎన్నికలు జూలై, జూలై మాసాంలోజరుప ప్రభుత్వం నిర్ణయించింది. నామినేషన్లు జూలై 7, 8, 9 తేదులలో. పోలింగ్ జూలై 31 తేది. ఓట్లలెక్కింపు ఆగస్టు 1 తేది.

ఆగస్టు 1 తేదికి కొత్త జిల్లాబోర్డుల అధికారంలోకి వస్తాయ్యట.

• • •

అంతర్జాతీయ వ్యవసాయ వుత్పత్తిదారుల మహాసభకు ఆచార్యరంగాగారు సభ్యులుగా ఎన్నుకోబడ్డారు.

• • •

గాంధీజీ మెడలో 25 సంవత్సరాలుగా వుంటున్న తోటగడియారం మొన్న ఎవరో దొంగలించారు.

• • •

రష్యాలో మరణశిక్షలు పూర్తిగా రద్దుచేసింది ప్రభుత్వం. ప్రపంచంలో యీదేశమే మొట్టమొదట యీ రద్దును ప్రవేశపెట్టడం.

• • •

కొత్త నికెల్ రూపాయలు యీ జూలై 1 తేది నుండి చలామణికి వస్తవట.

• • •

బెంగాల్, నాగపూర్ రైల్వేలేబర్‌యూనియన్‌కు మాజీమంత్రి గిరిగారిని అధ్యక్షులుగాఎన్నుకొన్నారు.

• • •

స్కూల్ ఫైనల్ పరీక్షల ఫలితాలు జూలై 12, 15 తేదుల మధ్య ప్రకటిస్తారట.

• • •

30, 31 తేదులలో గుంటూరులో జరుగవలసిన ఆంధ్రరాష్ట్ర విద్యార్థికాంగ్రెస్ సభలు వాయిదా బడ్డవి. ఎప్పుడు జరిగేది తరువాత ప్రకటిస్తారట.

• • •

త్రైలు సంస్కరణ సంఘానికి పూనాలో ఒక యూరోపియన్ సహాయంస్తూ, మేటస్త్రీలను ముందు కొంతకాలం త్రైళ్లకుపంపితే, చిన్నచిన్న నేరాలకు గూడా త్రైలుశిక్షలు విధింపకుండా వుంటారన్నారు.

• • •

యీసంవత్సరం రాష్ట్రంలో జూనియర్ యింటర్మీడియట్‌లో 10,650 మందిని చేర్చుకొంటారట. యీసంఖ్య యిదివరలో యీక్రి. విధంగావుండినది.

| | |
|---|---|
| 1942–43 లో | 5,630 |
| 1943–44 „ | 6,985 |
| 1944–45 „ | 8,590 |
| 1945–46 „ | 9,280 |

• • •

యీ వేసంగిలో పారిస్‌లో జరుగబోయే ప్రపంచ వుపాధ్యాయులమహాసభకు ఇండియానుకూడా ఆహ్వానించారట. • • •

దేశీయకాంగ్రెస్ ప్రారంభింపదలచిన సత్యాగ్రహాన్ని ఆపుచేయువలసిందిగా ఆచార్య రంగా గారు కేబుల్‌ద్వారా తెలియజేశారు.

• • •

సింహళంలో భారతరాయబారిగా మాజీ కార్మికమంత్రి గిరిగారు నియమింప బడవచ్చునట.

• • •

ఒరిస్సా ముఖ్యపట్టణం కటక్‌ను మార్చి, వేరే నిర్మించడానికి కేంద్రప్రభుత్వ 1 కోటి 32 లక్షల రూపాయలివ్వనుందట.

• • •

బీహార్‌లో జమీందారీ రద్దుశాసనాన్ని వచ్చేశాసనసభాసమావేశంలో ప్రవేశపెడ్తారట. దీనికి కాంగ్రెస్ అగ్రనాయకుల అనుమతికూడా లభించిందట.

• • •

యు. పి. లో వుద్యోగాలు అందరకువలెనే జనాభామబట్టి ముస్లింలకు యిస్తుందట ఆ ప్రభుత్వం.

—

## ఏనిర్ణయంజరిగినా యిండియాలోనే!

( మొదటిపేజీకొరవ. )

దించుటకు అఖిలభారత కాంగ్రెస్‌వంఘాన్ని పిలిసిందమని తెలియజేశాను.

సింధులపెన్లి కాంగ్రెస్‌పార్టీనాయకుడు ప్రొఫెసర్ ఘనశ్యామదాస్‌గుప్త, నిఖిల్‌దాస్‌పతీరాని హిందూ మహాసభ ఏర్పరచిన సర్వసింధు పంచాయితీలో చేరారు అచె.శ్రీనత్యరు 'ఆర్. కె. సిధ్వావారిచర్య అనుచితమైనవని విమర్శించాను.

మద్రాసు ఎవరిది?


యీప్రశ్న యీమధ్యలేకుండా వుండినది. బొంబాయి నగరాన్ని మహారాష్ట్రులు మాదని, గుజరాతీలు తమదని వాదించుకొంటూన్న యీసమయంలో దమరాను సమస్యగూడా వుద్భవించింది.


పార్లమెంట్ రాజకీయసభలో "ఆంధ్రులు మదరాసునుకోరడం న్యాయంగాదు మరియూకం. కన్నడ దేశరు తమిళదేశకు అంతర్భాగంగా వున్నదిగాన మద్రాసునగరముమీద తమిళంకే హక్కువున్నదని హోంశాఖమంత్రి సుబ్బరాయలుఅంటే.

28 తేది మద్రాసులో మాజీమంత్రి కోటిరెడ్డిగారు మాట్లాడుతూ "ఆంధ్రులచేతులలో మద్రాసు చాలా అభివృద్ధిచెందింది. నగరం అన్నిభాగాలలోను ఆంధ్రులు వ్యాపించివున్నారు. మద్రాసుమీద మన కు హక్కువున్నదని తమిళులు గుర్తించాలఅన్నారు.

—

D. C. M. 90.



లవణసార లోపములనుతీర్చి భూమిని యధాస్థితికి దెచ్చినగాని మీతోటలు వృద్ధిపొందవు: డి. సి. ఎమ్. సూపర్ ఫాస్‌ఫేటు లవణసారలోపములనుతీర్చి సరియైన వేరు నిర్మాణమునకూ ఆకుల సముదాయాభివృద్ధికీ "టానిక్" వలె తోడ్పడుతుంది. అన్నిరకాల తోట భూములలో వేయుటకు సిఫారసైన డి. సి. ఎమ్. ఫాస్‌ఫేటు చక్కని పెరుగుదలగల కూరగాయలనూ పుష్టికరమైన ఫలములనూ ఉత్పత్తిచేయుదానికి మహాసహాయకారి.

మీ భూమిని తిరిగి సారవంతంగా చేయటానికి

డిసిఎమ్

సూపరు ఫాస్‌ఫేట్లు

డి. సి. ఎమ్. స్యూపర్ ఫాస్‌ఫేటు ఆవరాలు వరి, తేయాకు, కాఫీ, పొగాకు, రబ్బరు, చెరకు, ఆలుదుంపలు, పశుగ్రాసము, దుంపపైరులుపండించేభూములకు ముఖ్యముగా సిఫారసైనది

సూపర్ ఫాస్‌ఫేటు ఉపయోగాలగురించీ ధరలగురించీ విపులంగా తెలియడానికి

ఈక్రింది అడ్రసుకు వ్రాయుడు:

డి. సి. ఎమ్. కెమికల్‌వర్క్సు, పోస్టుబాక్సు నెం. 211 నజాఫ్‌ఘర్‌రోడ్డు, ఢిల్లీ.

Printer, Publisher, & Managing Editor N. V. Pama Naidu, Zemin Ryot Power Press 176 Dandevari St & 99 Thipparajuvari St., Nellore.